DD9 వాస్తవాలు పలుకు
వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 08-06-2026

## వెంకన్న కుంట నాలా మాయం వెనుక ఉన్న ప్రబుద్ధులు ఎవరు?

- రెవెన్యూ గీసిన స్కెచ్ ఎక్కడ?
- పత్తాలేని ఇరిగేషన్, రెవిన్యూ,మున్సిపల్ అధికారులు
- నాలా కన్వర్షన్ లేకుండానే నిర్మాణ అనుమతులు ఎలా ఇచ్చారు?



4



# పవన సేనకు... తాళ్లూరి వ్యూహరచన

## తెలంగాణ రథసారథిగా దూసుకెళ్తున్న రామ్ తాళ్లూరి

- జనసేన బలోపేతమే ప్రధాన లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు
- మహేందర్ రెడ్డి - నేమూరి శంకర్ గౌడ్ సహకారంతో పార్టీ విస్తరణ
- తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ వెనుక కీలక పాత్ర
- పార్టీ క్యాడర్ కు గౌరవం... అందరినీ కలుపుకుపోయే స్వభావం
- పార్టీ అధికార ప్రతినిధిగా చురుకైన పాత్ర
- పవనసుత రామ్"గా గుర్తింపు పొందుతున్న నాయకుడు

2







రామాయణంలో శ్రీరాముడి ఆదేశాన్ని శిరసావహించి, ఆయన లక్ష్య సాధన కోసం ఆంజనేయుడు ఎలా అహర్నిశలు శ్రమించాడో, తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం కోసం రామ్ తాళ్లూరి అదే స్థాయిలో కృషి చేస్తున్నారన్నది ఇటీవల కాలంలో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, నిర్వహించిన సమావేశాలే నిలువెత్తు సాక్ష్యాలు,పార్టీ లో ఉన్న కీలక నాయకులకు దిశా నిర్దేశాలు ఇస్తూ జనసేన పార్టీని తెలంగాణలో అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకుని దేనికి బయపడకుండా నికార్సయిన రాజకీయానికి శ్రీకారం చుడుతున్నారు అందుకే జనశ్రేణులు అందరూ రామ్ తాళ్లూరి ని "పవనసుత రామ్" అని సంబోధిస్తున్నారు.

డిడి9 వార్త,పొలిటికల్ బ్యూరో హైదరాబాద్



3

## జవహర్ నగర్ పెట్రోల్ బంకులో త్వరలో అప్నాఘర్ ప్రారంభం

- డ్రైవర్ల ప్రాణాలకు బంక్ యజమాని భరోసా
- ఆ బంకులో వాహన చోదకులకు సకల సౌకర్యాలు
- పగలు మజ్జిగ..., రాత్రి టీ, కాఫీలు...,
- పెట్రోల్ బంక్ డీలర్ పద్మారావు దాతృత్వం
- హెచ్ పీ సి ఎల్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి కావస్తున్న పనులు



4

## కాసుల వేటలో ఉన్న శ్రద్ధ కష్టాలు తీర్చడంలో ఏది?

జాగిర్ 121,122,123 డివిజన్లలో దారుణంగా మారిన పారిశుద్ధ్యం



# పవన సేనకు...

# తాళ్లూరి వ్యూహారచన



## తెలంగాణ రథసారథిగా దూసుకెళ్తున్న రామ్ తాళ్లూరి

- **అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇస్తూ**
- **తెలంగాణలో జనసేనను ట్రెండింగ్ లో నిలిపిన వ్యూహకర్త**
- **జనసేనను తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **తెలంగాణ నూతన రాజకీయ శకానికి నాంది**
- **రామ్ తాళ్లూరి అడుగులతో జనసేనకు కొత్త దిశ**
- **పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లందుకు కృషి**

**డిడి9 వార్త,పొలిటికల్ బ్యూరో హైదరాబాద్**

తెలంగాణ రాజకీయాల్లో జనసేన పార్టీకి కొత్త ఊపిరి నింపుతూ, పార్టీ విస్తరణకు వ్యూహాత్మకంగా కృషి చేస్తున్న నాయకుడిగా రామ్ తాళ్లూరి పేరు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, తెలంగాణలో జనసేనను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, తెలంగాణ పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సహకారంతో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తూ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తెలంగాణలో జనసేన పార్టీ రాజకీయ ప్రస్థానానికి కొత్త దిశను చూపాలనే ఉద్దేశంతో “తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ” నిర్వహించాలని నిర్ణయించడం వెనుక కూడా రామ్ తాళ్లూరి వ్యూహం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పలు కారణాల వలన సభకు అనుమతులు ఇవ్వకపోవడం తో మీడియా సమావేశం నిర్వహించి జనసేన తన గళాన్ని వినిపించింది.జనసేన మీడియా సమావేశం రెండు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగం అటు అధికార పార్టీ కాంగ్రెస్,ఇటు ప్రతి పక్ష పార్టీ బిఆర్ఎస్ తీరును ఎండగడుతు విమర్శనాస్త్రాలు సంధించడం ట్రెండింగ్ నిలిచి హాట్ టాపిక్ గా మారాయి.పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో విజయం సాధించింది అనే చెప్పాలి . సమావేశంలో పాల్గొన్న కీలక నాయకులు తెలంగాణలో జనసేన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పార్టీ క్యాడర్‌కు గౌరవం ఇవ్వడం, అందరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్లడం రామ్ తాళ్లూరి నాయకత్వ శైలిలో ప్రధాన బలంగా కనిపిస్తోంది. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో నాయకులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తున్నారు. కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇస్తూ జనసేన స్వరాన్ని బలంగా వినిపించడంలో రామ్ తాళ్లూరి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. మీడియా వేదికలు, సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ జనసేన నిరంతరం చర్చల్లో నిలిపేందుకు కృషి చేస్తూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రత్యామ్నాయ రాజకీయాలకు జనసేన ఒక వేదికగా నిలవాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందిస్తున్నారు. తెలంగాణలో ప్రాంతీయత, అభివృద్ధి, యువత ఆకాంక్షలు, ప్రత్యామ్నాయ రాజకీయాలపై చర్చలు జరుగుతున్న తరుణంలో జనసేన తన ఉనికిని మరింత బలంగా చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయత్నాలకు వ్యూహాత్మక సారథిగా రామ్ తాళ్లూరి నిలుస్తున్నారు.జనసేనను తెలంగాణలో తిరుగులేని రాజకీయ శక్తిగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఆయన వేస్తున్న అడుగులు పార్టీ భవిష్యత్‌కు కొత్త దిశను చూపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు






# జవహర్ నగర్ పెట్రోల్ బంకులో త్వరలో అప్నాఘర్ ప్రారంభం

- డ్రైవర్ల ప్రాణాలకు బంక్ యజమాని భరోసా
- ఆ బంకులో వాహన చోదకులకు సకల సౌకర్యాలు
- పగలు మజ్జిగ..., రాత్రి టీ, కాఫీలు...,
- పెట్రోల్ బంక్ డీలర్ పద్మారావు దాతృత్వం
- హెచ్ పీ సి ఎల్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి కావస్తున్న పనులు
- బంకు యజమాని చర్యలతో సేదతీరనున్న డ్రైవర్లు
- శ్రీ శ్రీనివాస సాయి ఫిల్లింగ్ స్టేషన్లో 24 గంటల సర్వీస్
- 9 ఏళ్లుగా పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు సేవలు
- పెట్రోల్ బంక్ దాబాలో రుచికరమైన భోజనాలు
- స్వలాభమే కాదు... పరోపకారం కూడా...



**ములుగు, జూన్ 7, డీ డీ 9 వార్త :** వ్యాపార రంగంలో వ్యాపారులు సొంత లాభాన్ని చూసుకునే ఈ రోజుల్లో కొంతమంది వ్యాపారులు లాభాపేక్ష లేకుండా పరోపకారంగా, ధర్మంగా ఉంటూ సేవ రంగంలో తనకంటూ గుర్తింపు పొందుతున్నారు. అందులో భాగంగానే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ శ్రీనివాస సాయి ఫిల్లింగ్ స్టేషన్ యజమాని నల్లూరి పద్మారావు దాతృత్వం తో మానవతా విలువలు పాటిస్తున్నారు. తాను చేపట్టిన వ్యాపార రంగంలో స్వలాభమే కాకుండా పరోపకారం నూటికి నూరు శాతం చేస్తున్నారనడానికి అతను చేపట్టే వినూత్న (ప్రజోపకార) చర్యలే నిదర్శనం. తాను చేపట్టే చర్యల ఫలితంగా జాతీయ రహదారిపై వెళ్లే డ్రైవర్ల ప్రాణాలకు భరోసా కలుగనుంది. పర్యాటక రంగంలో ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే ముందుకు దూసుకుపోతుండడంతో ఈ ప్రాంతానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పర్యాటకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ములుగు జిల్లాకు వివిధ రకాల వాహనాల్లో విచ్చేస్తున్నారు. ముఖ్యంగా పర్యాటక రంగంతో పాటు ములుగు జిల్లాలో పాడిపంటలు అధికంగా ఉండడంతో వరి ధాన్యం తరలింపులో వేలాది సంఖ్యలో లారీలు, డీసీఎంలు తరచూ వస్తుంటాయి. అయితే హెచ్ పీసీఎల్ (కేంద్ర ప్రభుత్వం) ఆధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామ సమీపంలో 163 జాతీయ రహదారిని అనుకుని శ్రీ శ్రీనివాస సాయి ఫిల్లింగ్ స్టేషన్ ను 2017 లో మంగపేట మండలానికి చెందిన నల్లూరి పద్మారావు స్థాపించారు. ఆయన మానవతా విలువలను పాటిస్తూ, క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారు.

**పెట్రోల్ బంకులో మహిళలకు తగిన గుర్తింపు**

బంకు యజమాని పద్మారావు మహిళలకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తోడ్పాటునందిస్తున్నారు. పెట్రోల్ బంకు ఏర్పాటు చేసినప్పటి నుండి నిబంధనలు పాటిస్తూ పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు తగిన మర్యాదలను ఇస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. చల్లని నీరు, నాలుగు గంటల సేవలు అందిస్తున్నారు.

**పగలు మజ్జిగ... రాత్రి టీ, కాఫీ లు...**

జవహర్ నగర్ పెట్రోల్ బంకులో పెట్రోల్ డీజిల్ కోసం వచ్చే వాహన చోదకులకు రైతులకు, గత ఆరు సంవత్సరాలుగా బంకు నిర్వాహకులు వేసవి తాపాన్ని తట్టుకునేందుకుగాను వినియోగదారులకు పగటిపూట మజ్జిగ అందజేస్తున్నారు. అలాగే వాహన చోదకులు నిద్రమత్తు వదలడానికి రాత్రిపూట టీ కాఫీలు అందజేసి ప్రమాద రహిత జిల్లాగా రూపుదిద్దేందుకు కృషి చేస్తున్నారు.

**డ్రైవర్ల ప్రాణాలకు బంకు యజమాని భరోసా**

జవహర్ నగర్ సమీపంలోని శ్రీ శ్రీనివాస సాయి ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంకులో నిర్వాహకులు తీసుకునే చర్యల ఫలితంగా ప్రమాదాల నివారణ జరగనుంది. వందలాది కిలో మీటర్ల నుండి రేయింబవళ్లు వాహనాలు నడుపుకుంటూ వచ్చే డ్రైవర్లకు నిద్రమత్తు వదిలేందుకు రాత్రిపూట టీ కాఫీలు అందజేస్తున్నారు.

**పెట్రోల్ బంకు లో సకల సౌకర్యాలు**

శ్రీ శ్రీనివాస సాయి ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం పెట్రోల్ డీజిల్ వినియోగదారులకు బంకు పరిసరాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో సీసీ కెమెరాల నిఘాలో, రక్షణ చర్యలు చేపడుతున్నారు. డ్రైవర్లు నిద్రించేందుకు తగిన సంఖ్యలో బెడ్ల ఏర్పాటు, బట్టలు శుభ్రపరచుకునేందుకు నీటి తొట్టి ఏర్పాటు, పరిశుభ్రమైన టాయిలెట్లు (స్త్రీలు పురుషులకు వేరువేరుగా) మూత్రశాలలు నిర్మించారు. అలాగే వాహన చోదకులు వంట చేసుకునేందుకుగాను విశాలమైన వంటగది ఏర్పాటు చేశారు. డ్రైవర్ల వస్తువులను రాత్రిపూట సురక్షితంగా దాచుకునేందుకు లాకర్లు ఏర్పాట్లు చేశారు.

**పెట్రోల్ బంక్ దాబాలో రుచికరమైన భోజనం**

జవహర్ నగర్ పెట్రోల్ బంకులో వినియోగదారులు ప్రధానంగా డ్రైవర్లు, పర్యాటకులు భోజనం చేసేందుకు వీలుగా రుచికరమైన భోజనం అందించేందుకు దాబా సైతం ఏర్పాటు చేస్తున్నారు.

**విశాలమైన పార్కింగ్ స్థలం ఏర్పాటు**

జాతీయ రహదారిపై నిత్యం వాహనాల రద్దీతో ఉండడం కారణంగా వాహనచోదకులు సేదతీరేందుకుగాను, నిలిపేందుకు విశాలమైన పార్కింగ్ స్థలం ఏర్పాటు చేస్తున్నారు.

లారీలు, బస్సులు, కార్లు, జీబులు, డీసీఎంలు, టాటా ఏసీలు, ద్విచక్ర వాహనాల చౌదకులు తమ వాహనాలను సురక్షితంగా నిలిపేందుకు పార్కింగ్ స్థలము ఉపయోగపడనుంది.

**త్వరలో ప్రారంభం కానున్న అప్నాఘర్**

వివిధ రకాల వాహనాలు నడిపే వాహన చోదకుల ప్రాణ రక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేస్తున్న అప్నా ఘర్ త్వరలో ప్రారంభం కానుంది. డ్రైవర్లు సేద తీరేందుకు, వంటలు చేసుకుని భోజనం చేసేందుకు, నిద్రించేందుకు, సకల సౌకర్యాలు ఉన్న అప్నాఘర్ మరికొద్ది రోజుల్లో జిల్లా స్థాయి అధికారుల చేతుల మీదుగా ప్రారంభం కానుంది.

**తెలంగాణ రాష్ట్రంలోనే ఇది మొదటిది**

ఐపీసీఎల్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న అప్నాఘర్ తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడా కనిపించదు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వం) ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస సాయి ఫిల్లింగ్ స్టేషన్లో ఏర్పాటు చేస్తున్న అప్నాఘర్ ఒక అద్భుత ప్రపంచంగా నిర్వాహకులు చెబుతున్నారు.



**ప్రమాదాల నివారణ ప్రధాన లక్ష్యం**

**పెట్రోల్ బంక్ యజమాని నల్లూరి పద్మారావు**

ములుగు జిల్లాలో 163 జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకే తమ పెట్రోల్ బంకులో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వం) సహకారంతో అప్నాఘర్ పేరుతో డ్రైవర్లకు సౌకర్యాలు కల్పించినట్లు డీలరు నల్లూరి పద్మారావు తెలిపారు. రాత్రిపూట నిద్రమత్తులో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణం చేసేందుకు డ్రైవర్లు వాహనాలను నడుపుతూ ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందని, దీనిని నివారించేందుకే వారికి తమ పెట్రోల్ బంకులో ఏర్పాట్లు చేసినట్లు పద్మారావు వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రధానంగా కార్లు, ద్విచక్ర వాహనాల చార్జింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరలో పనులు పూర్తిచేసి జిల్లా స్థాయి అధికారుల చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆయన డీ డీ 9 వార్త కు తెలిపారు.



# నేడు మృగశిర కార్తె

- రైతాంగానికి కీలకమైన మృగశిర కార్తె ఆరంభం

**గోవిందరావుపేట, జూన్ 7 (డిడి 9 వార్త)**

సాధారణంగా ప్రతి ఏడాది మృగశిర కార్తె ఉదయం వేళల్లో ప్రారంభమవుతూ ఉంటుంది. అయితే ఈ ఏడాది ప్రత్యేకత ఏమిటంటే, జూన్ 8వ తేదీ రాత్రి 9 గంటలకు మృగశిర కార్తె ప్రారంభం కానుంది. వ్యవసాయ కార్యకలాపాలకు అత్యంత ప్రాధాన్యమున్న ఈ కార్తె ప్రారంభంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. తెలుగు సంప్రదాయ పంచాంగం ప్రకారం మృగశిర కార్తెకు విశిష్ట స్థానం ఉంది. ఈ కార్తె ప్రారంభాన్ని వర్షాకాల సూచికగా భావిస్తూ రైతులు తమ వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతుంటారు. మృగశిర కార్తెతో వర్షాలు అనుకూలంగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రైతాంగం ఆకాంక్షిస్తోంది. ఈసారి మృగశిర కార్తె రాత్రి వేళలో ప్రారంభం కావడం విశేషంగా చర్చనీయాంశంగా మారింది. ప్రకృతి ప్రేమికులు, రైతులు ఈ ఖగోళ ఘట్టాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మృగశిర కార్తె ప్రవేశంతో వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజల రవాణా కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం..

**జూన్ 07 డిడి9వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురంభద్రాచలం ప్రధాన రహదారిపై ఏకన్నగూడెం సమీపంలోని రాళ్లవాగుపై నిర్మించిన వంతెనను బీజేపీ నాయకులు పరిశీలించారు. గత రెండు సంవత్సరాలుగా ఈ వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు తీవ్ర రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వెంకటాపురం మండల అధ్యక్షుడు రామేళ్ల రాజశేఖర్ మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో తక్షణమే ప్రత్యామ్నాయ వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా రహదారి, వంతెన సమస్యలు కొనసాగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. భద్రాచలం నియోజకవర్గ ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని వారు కోరారు. సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్, నోముల శ్రీకిషన్, మండల ఉపాధ్యక్షురాలు అంకాల దుర్గ, కాలం సాయిప్రసాద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న కుంట నాలా మాయం వెనుక ఉన్న ప్రబుద్ధులు ఎవరు?

- రెవెన్యూ గీసిన స్కెచ్ ఎక్కడ?
- పత్తాలేని ఇరిగేషన్, రెవిన్యూ,మున్సిపల్ అధికారులు
- నాలా కన్వర్షన్ లేకుండానే నిర్మాణ అనుమతులు ఎలా ఇచ్చారు?
- అధికారుల అలసత్వం లాలూచీపై స్థానికుల తీవ్ర ఆగ్రహం



**రాజేంద్రనగర్,జూన్ 07 డిడి 9 వార్త**

ప్రభుత్వ భూములు, చెరువులు,నాలాల పరిరక్షణపై ఒకవైపు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తామని చెప్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం కొందరు ప్రబుద్ధులు నిబంధనలను యథేచ్ఛగా తుంగలో తొక్కుతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని బీజాపూర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న చారిత్రక 'వెంకన్న కుంట'నాలా ఇప్పుడు రియల్ వ్యాపారుల అక్రమార్జనకు బలైపోతోంది. నిజాం కాలం నాటి నుంచి స్పష్టమైన ప్రవాహ మార్గంగా ఉన్న నాలాను కంటికి కనిపించకుండా మాయం చేస్తూ భారీ నిర్మాణానికి తెరలేపారు.ఈ వ్యవహారంలో రెవెన్యూ,ఇరిగేషన్,సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపై స్థానికంగా తీవ్ర అనుమానాలు వ్యక్తం వ్యక్తమవుతున్నాయి.

**రెవెన్యూ గీసిన స్కెచ్ ఎక్కడ.?-**

**గ్రామ నక్షా ఏం చెబుతోంది?**

వెంకన్న కుంట సర్వే నంబర్ 27లో సుమారు 4 ఎకరాల 25 గుంటల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.దీనికి అనుసంధానంగా ఉన్న నాలా పక్కనే ఉన్న సర్వే నంబర్ 28 (26 గుంటల స్థలం)గుండా ప్రవహిస్తుంది.గ్రామ నక్షాను పరిశీలిస్తే ఈ ప్రాంతంలో సుమారు 40 అడుగుల వెడల్పు,160 అడుగుల పొడవుతో భారీ నాలా ఉన్నట్లు స్పష్టమైన రికార్డులు (స్కెచ్)ఉన్నాయి.నిజాం కాలం నాటి ఈ ప్రభుత్వ నాలా రికార్డుల్లో భద్రంగా ఉన్నప్పటికీ,క్షేత్రస్థాయిలో మాత్రం భవన నిర్మాణాల కింద నలిగిపోతోంది.రెవెన్యూ రికార్డుల్లో ఉన్న ఈ స్కెచ్‌ను అధికారులు ఎందుకు తొక్కిపెట్టారు.? ఎవరి ప్రయోజనాల కోసం ఈ మౌనం వహిస్తున్నారనేది ఇప్పుడు మిస్టరీగా మారింది.

**నాలా కన్వర్షన్ లేకుండానే అనుమతులు ఎలా..?**

నిబంధనల ప్రకారం ఏదైనా నాలా లేదా చెరువు శిఖం భూములకు సమీపంలో నిర్మాణాలు జరగాలంటే ఇరిగేషన్,రెవెన్యూ శాఖల నుంచి సంయుక్తంగా'నాలా కన్వర్షన్' లేదా నోఆబ్జెక్షన్ సర్టిఫికేట్ తప్పనిసరి.కానీ, ఇక్కడ కనీస నిబంధనలను కూడా పరిగణనలోకి తీసుకోకుండానే టౌన్ ప్లానింగ్ విభాగం నిర్మాణ అనుమతులు ఎలా మంజూరు చేసిందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

గతంలో బీజాపూర్ జాతీయ రహదారి నిర్మించిన సమయంలో,ఆర్ అండ్ బీ అధికారులు నాలా ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో రోడ్డు కిందనుండి ఇరువైపులా పైపులైన్లు వేసి,కల్వర్టుతో పాటు గుర్తింపు దిమ్మలను కూడా నిర్మించారు.ఇప్పటికీ ఆ ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నా,టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్లకు అవి కనిపించకపోవడం వెనుక భారీ లాలూచీ ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

**పత్తాలేని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు**

నాలా ఆక్రమణలపై స్థానికులు ముక్తకంఠంతో మొత్తుకుంటున్నా,అటు ఇరిగేషన్,ఇటు రెవెన్యూ శాఖల అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు.నిబంధనల ఉల్లంఘన జరుగుతున్నా,నాలా రూపురేఖలు మారుస్తున్నా నోటీసులు ఇవ్వాల్సిన అధికారులు పత్తా లేకుండా పోవడం వెనుక అంతర్యమేమిటి.? క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా ఏసీ గదుల్లో కూర్చుని పర్మిషన్లు ఇచ్చేశారా.? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తక్షణమే కూల్చేయాలి స్థానికుల డిమాండ్**

ఇప్పటికైనా ఇరిగేషన్,రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ శాఖల ఉన్నతాధికారులు స్పందించాలి.జాయింట్ సర్వే నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాలి.నాలా భూమిని అక్రమంగా ఆక్రమించి కడుతున్న ఈ భవన అనుమతులను తక్షణమే రద్దు చేయడమే కాకుండా,ఆ అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేయాలి.వరదలు వచ్చినప్పుడు నేరుగా వెంకన్న కుంటలోకి వరద నీరు వచ్చేలా కాలువను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి.కాలనీలు మునిగిపోకుండా ఉండాలంటే ఈ నాలాను కాపాడుకోవడం అత్యంత ముఖ్యం.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి,అక్రమాలకు సహకరించిన అధికారులపై,నాలాను మాయం చేసిన ప్రబుద్ధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బండ్లగూడ జాగిర్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాసుల వేటలో ఉన్న శ్రద్ధ కష్టాలు తీర్చడంలో ఏది?

- జాగిర్ 121,122,123 డివిజన్లలో దారుణంగా మారిన పారిశుధ్యం
- కోట్లలో టాక్స్ కడుతున్నా తప్పని తిప్పలు
- సదుపాయాలు ఇవ్వనప్పుడు పన్నులెందుకు కట్టాలి?
- ఇప్పటికైనా నిద్రమత్తు వీడకుంటే సర్కిల్ ఆఫీసు ముట్టడికి సిద్ధమంటున్న నవీన్



**రాజేంద్రనగర్ జూన్ 07 డిడి 9**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని జాగిర్ 121,122,123.డివిజన్ల ప్రజల పట్ల జీహెచ్ఎంసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ వార్డు సభ్యులు,ఓం నగర్ కాలనీ మాజీ అధ్యక్షుడు మన్నే నవీన్ ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాల్లోంచి కోట్లాది రూపాయల పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ వారికి కనీస పారిశుధ్య సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు చూపించడం లేదని ఆయన అధికారులను సూటిగా ప్రశ్నించారు.ఈ సందర్భంగా మన్నే నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ..మూడు డివిజన్ల పరిధిలో దాదాపు 40 వేల ఇళ్లు ఉన్నాయని, ఇంత పెద్ద జనాభా ఉన్న ప్రాంతానికి కేవలం ఒక్కటంటే ఒక్క డ్రైనేజీ క్లీనింగ్ మిషన్‌ను కేటాయించడం అధికారుల చేతకానితనానికి నిదర్శనమన్నారు.ఆ ఉన్న ఒక్క మిషన్ కూడా గత రెండు నెలలుగా మొరాయించి షెడ్డుకే పరిమితమవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని దీంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలం ప్రారంభమైనా మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు.

**పన్నులు కట్టేదే లేదు - మా డ్రైనేజీ మేమే బాగుచేసుకుంటాం**

ప్రజలు కడుతున్న కోట్లాది రూపాయల పన్నులు ఏమవుతున్నాయని నవీన్ ముదిరాజ్ ప్రశ్నించారు.కనీస సదుపాయాలు ఇవ్వనప్పుడు ప్రజలు పన్నులు ఎందుకు కట్టాలని ఆయన నిలదీశారు. అధికారుల తీరుపై విసిగిపోయిన డివిజన్ ప్రజలు,మీతో కాకపోతే చెప్పండి,మా సొంత నిధులతోనే డ్రైనేజీలు బాగుచేసుకుంటాం,కానీ జీహెచ్ఎంసీకి మాత్రం పైసా పన్ను కట్టేదే లేదని ఖరాఖండిగా చెబుతున్నారని అధికారులను హెచ్చరించారు.ఇప్పటికైనా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడాలని,తక్షణమే యుద్ధప్రాతిపదికన అదనపు డ్రైనేజీ క్లీనింగ్(జెట్) యంత్రాలను రంగంలోకి దించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో మూడు డివిజన్ల ప్రజలను,కాలనీ వాసులను ఏకం చేసి జీహెచ్ఎంసీ ఆఫీసును పెద్ద ఎత్తున ముట్టడిస్తామని మన్నే నవీన్ ముదిరాజ్ హెచ్చరించారు.



# ఓటు హక్కు వజ్రాయుధం - SIR ద్వారా ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

- **ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న..**



**అశ్వారావుపేట:జూన్ 07(డిడి 9వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గం పట్వారిగూడెంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) పై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, "ఎన్నికల సంఘం చేపట్టిన SIR కార్యక్రమం ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలి. చనిపోయిన వారి పేర్లు, డబుల్ ఎంట్రీలు తొలగించాలి. మన నియోజకవర్గంలో ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు. ఇదే మన కాంగ్రెస్ పార్టీకి బలం" అని అన్నారు.

డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, "ఓటు అనేది మన రాజ్యాంగం ఇచ్చిన వజ్రాయుధం. ఆ వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దొంగ ఓట్లు, బోగస్ ఓట్లతో గెలిచింది. ఇప్పుడు అలాంటివి జరగకుండా ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి" అని పిలుపునిచ్చారు. BLO లతో సమన్వయం చేసుకొని ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను నమోదు చేయించండి. 18 ఏళ్లు నిండిన యువత, మహిళలు, ముఖ్యంగా కొత్తగా పెళ్లైన ఆడబిడ్డల పేర్లు లిస్టులో చేర్పించండి. అడ్రస్ మారిన వారి వివరాలు సరిచేయించండి. ఫారం6, ఫారం7, ఫారం8 లపై ప్రతి కార్యకర్తకు అవగాహన ఉండాలి" అని జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ నాయకులు జారే ఆదినారాయణ, జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న,జిల్లా యూత్ అధ్యక్షులు చికిటి కార్తిక్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం ప్రసాద్ బాబు, జనరల్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గద్దెల రమేష్,స్పోక్ నెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి, సాంస్కృతిక సేన అధ్యక్షులు, లక్ష్మణ్,స్థాని బూత్ కమిటీ కన్వీనర్లు, బీఎల్ఏ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు.జూన్ 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,కరకగూడెం మండలం అనంతారం గ్రామానికి చెందిన మంచాల వెంకన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.60,000 విలువ గల చెక్కును పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని పేర్కొన్నారు.సీఎం సహాయ నిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా తాను కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకున్న మంచాల వెంకన్న మరియు వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ బిడ్డ ఎదుగుదలను అడ్డుకునేందుకే కుట్రలు

- **తప్పుడు ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పైడాకుల అశోక్ డిమాండ్**



**గోవిందరావుపేట, జూన్ 6(డిడి 9 వార్త)**

తనపై తప్పుడు కథనాలు ప్రచురించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ఒక పత్రికతో పాటు, నిరాధార ఆరోపణలతో ఫిర్యాదు చేసిన బెల్లంకొండ వెంకటేశ్వర్ రావు అలియాస్ భాస్కర్ రావుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ శనివారం పసర పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తాజుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ, తన రాజకీయ ఎదుగుదలను ఓర్చుకోలేని కొందరు వ్యక్తులు కావాలనే కుట్రలు పన్ని తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నాలుగు నెలల క్రితం ఇచ్చిన ఫిర్యాదును ఎలాంటి ఆధారాలు లేకుండా ఇప్పుడు ప్రచారం చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ప్రజల్లో ఆదరణ పొందుతూ రాజకీయంగా ముందుకు సాగుతుండటాన్ని కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అసత్య ప్రచారాల ద్వారా తన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. "నా రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకే కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారు. నిరాధార కథనాలతో నా ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారు" అని పైడాకుల అశోక్ పేర్కొన్నారు. అలాగే తప్పుడు ప్రచారాల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టిస్తూ తన పేరును వివాదాల్లోకి లాగేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలడుగు వెంకటకృష్ణ, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు సప్పిడి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలు సమృద్ధిగా కురవాలి రైతన్న పొలాలు పచ్చగా కళకళలాడాలి.

**జూన్07 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామంలో వాడ బలిజ కులస్తులు సంప్రదాయబద్ధంగా దానవయ్య తొలకరి పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలం సమృద్ధిగా ఉండాలని, రైతులకు అనుకూలంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని దానవయ్య స్వామిని ప్రార్థించారు. గ్రామంలో ఐకమత్యం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని మొక్కులు చెల్లించుకున్నారు. వాడ బలిజ సమాజం తమ సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రతి ఏడాది నిర్వహించే ఈ తొలకరి పండుగ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పిందని పాల్గొన్న వారు తెలిపారు. గ్రామ ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమం కోసం నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

# బైక్ లో మంటలు.. తప్పిన ప్రమాదం

**మణుగూరు.జూన్ 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని (CSP) లారీ కాటా సమీపంలో ఆదివారం నాడు ఓ NS 200 బైక్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.మణుగూరు నుంచి బయ్యారం వైపు వెళుతున్న విజయనగరం గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ బైకు నుంచి పొగలు, మంటలు రావడం గమనించి వెంటనే అప్రమత్తమై వాహనాన్ని నిలిపివేసి దూరంగా వెళ్ళడంతో ప్రమాదం తప్పింది.స్థానికులు స్పందించి వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపు చల్లార్చడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు ఏమిటి అన్నది తెలియాల్సి ఉంది.





# మహిళాభ్యున్నతికై అంబేద్కర్ కృషిని కొనసాగిద్దాం

- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు

**బోనకల్,జూన్07,(డీడీ9 వార్త):**

మహిళల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని అభ్యుదయ వాదులు కొనసాగించాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో మహిళాభ్యున్నతి అంబేద్కర్ కృషి అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది.కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.అంబేద్కర్ ప్రపంచ మేధావి, సామాజిక శాస్త్రవేత్త కాగా కేవలం దళిత నాయకుడిగా చూస్తూ దళిత వాడల్లో ఆయన విగ్రహాలు పెట్టడం తప్పన్నారు. అంబేద్కర్ అంటే రిజర్వేషన్ మాత్రమే గుర్తుకు రావడం అంటే ఆయనను సంపూర్ణంగా అధ్యయనం చేయకపోవడం వల్ల జరిగే లోపం అన్నారు. జాతీయ నేతల్లో సమగ్ర దేశాభివృద్ధి, అణచివేత, పీడన, మూఢత్వం, అసమానతలన్నింటిపైనా తనదైనశైలిలో పరిష్కారాలు సూచించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఓ సమాజం ఎంతగా అభివృద్ధి చెందింది అన్నది ఆ సమాజంలో స్త్రీల పరిస్థితిని బట్టి అంచనా వేయాలన్న మేధావి అంబేద్కర్ అన్నారు. స్త్రీలు హక్కులు, అభ్యున్నతి కోసం పరిష్కారం చెప్పడమే కాకుండా హిందూ కోడ్ బిల్లు రూపొందించారని గుర్తు చేశారు. ఆ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందనందున నిరసనగా న్యాయశాఖ మంత్రి పదవికి ఏకంగా రాజీనామా చేసిన ధీశాలి అన్నారు. ప్రపంచ పార్లమెంటరీ చరిత్రలో ఇది అరుదైన ఘట్టం అన్నారు.మహిళా విద్య, రాజకీయ, ఆర్థిక అవకాశాలు, సమాన పని, వేతనాలు, ప్రసూతి సెలవులు, గర్భిణీ స్త్రీలకు రక్షణ, ఆస్తి హక్కు, వారసత్వపు హక్కు, దత్తత హక్కు, సమాన గౌరవం కోసం చట్టాలు రూపొందించి పార్లమెంట్ లో వాటి ఆమోదం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ కు భారతదేశంలో మహిళలు ఋణపడి ఉంటారన్నారు. బోధించుసమీకరించుపోరాడు అన్న అంబేద్కర్ పిలుపు వింటే కేవలం దళితుల కోసం మాత్రమే కాకుండా భారత దేశం సమగ్ర అభివృద్ధి కోసం అంబేద్కర్ సూచించిన విషయాల్లో యువత, మహిళలు ముందుండి పోరాడాలన్నారు. మహిళలు చదువుకుని చైతన్యం పొంది పోరాటాల్లో భాగస్వామ్యం వహిస్తే మెరుగైన సమాజం ఏర్పడడం ఖాయమని తెలిపారు. చదువుకున్న తల్లి పిల్లల పెంపకంలో ఆడా,మగా సమానంగా పెంచుతుందని, బానిస, మత ఛాందస భావాలను మెదళ్ళకు నుండి సమూలంగా ప్రక్షాళన చేసి సమగ్రంగా, చైతన్యవంతంగా ఆలోచింపజేసే భావి భారత పౌరులను తయారు చేయగలుగుతుంది న్నారు. మత ఛాందసం, పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే టీవీ సీరియల్స్ వల్ల మహిళలే మహిళలకు శత్రువులన్నట్లు పరిస్థితి ఉందన్నారు. మహిళలు చైతన్యం పెంచుకుని అభ్యుదయ శక్తులతో కలిసి సమాజంలో మత ఛాందసం, మూఢత్వం, మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు సంపూర్ణంగా చెక్ పెట్టేందుకు పోరాటాలలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, కృష్ణవేణి, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు గుగులోత్ నరేష్, బూర్గుల అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు, బొప్పాల రమేష్, అజెయ్ కుమార్, జయరాజ్, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.





# ఆదివారం నాడు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- పట్టణంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేందుకు పనులను చేపడుతున్నట్టు వెల్లడి.

**మణుగూరు.జూన్ 7 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం నాడు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్ సురక్ష బస్టాండ్ ప్రాంతంలో రూ.47 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. అలాగే మండలంలోని శివలింగాపురం గ్రామంలో రూ.42 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే పాయం భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రూ.39 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మణుగూరు పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని,ముందుచూపుతో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా, మురుగు నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను చేపట్టినట్టు పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఈ సిసి రోడ్లు పూర్తయితే ప్రజల రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని,గ్రామాభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఆయన అన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్ణీత గడువు లోపల పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని పాయం తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్, ఏఈ సత్య, వర్క్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, శానిటరీ జవాన్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, జిల్లా సెక్రటరీ దొబ్బల వెంకటప్పయ్య,మైనారిటీ అధ్యక్షులు రహీంపాషా, బాణోత్ లక్ష్మణ్,రామిరెడ్డి, శివ సైదులు, ఈశ్వర్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, గణేష్ రెడ్డి,తూపూడి శ్రీను ,పాతూరు వెంకన్న, మరియు స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు

- లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి
- విద్యపై పెట్టే ప్రతి రూపాయి... భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**బోనకల్,జూన్07,(డీడీ9 వార్త):**

రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

**నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి**

నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను (కాంట్రాక్టర్లను) ఆదేశించారు.



**ఆలోచనే ఒక పెట్టుబడి!**

విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు. గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,తహసీల్దారు సుధాకర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









# మేడారం భక్తులకు సౌకర్యా లేవి..?

- జాతరలో పొటెత్తిన భక్తజన అవస్థలు
- మండుటెండలో సైతం మేడా రంలో భక్తజనం
- తానగునీరు లేక అల్లాడిపొయె నీళ్లు కొనుక్కుని దాహంతీర్చుకునె
- జంపన్నవాగులో పుణ్యస్నానాలకు నీరేది
- కానరాని అధికారులు,కష్టాల పాలైనభక్తులు
- ఆర్ డబ్ల్యూఎస్, పారిశుద్యం, ట్రాన్స్ కో దేవాదాయ అధికారుల పట్టింపేది
- హుండీల లెక్కింపులో బంగారం లెక్క ఏది

**ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త జూన్ 07**

మేడారం సందర్సించిన వేలాది మంది భక్తులతొ జాతర ప్రాంతమంతా పోటెత్తింది ఇసుకపోస్తె రాలనివిధంగా మేడారం ప్రధాన ప్రదేశాలు మారాయి పొరుగురాష్టాలు దేశ, విదేశాలు ఆంద్రప్రదేశ్ నుంచివేలాదిగ వాహనాలలొ తరవివచ్చెను గద్దెల నుంచి ప్రధాన అర్చి గేటుదాక భక్తులు కిక్కిరిసినారు దేవాయ అధికారులు ఉంటె క్యూలైన్లలొ పంపేది వారులేకపోగా భక్తుల్లొ రద్దీభాగాపెరిగి తొక్కిసిలాడ అయింది,ఐ టి డి ఏ క్యాంపు కార్యాలయం,చిలకలగుట్ట రోడ్డంతా భక్తులతొ నిండింది. ఎండతీవ్రత ఉన్నప్పటికి ఉదయమె దేవతలను దర్సించుకోవడం మొదలైంది పదింటికి దైవదర్సనం ముగిసింది, భక్తలుఅంతా విడిది ప్రాంతాలకు, చేరుకున్నారు భక్తులను పట్టించుకునెందుకు స్థానిక గ్రామ పంచాయితీ అధికారులు కానరాలేదని ఆరోపనలు ఉన్నాయి.

**జంపన్న వాగులో పుణ్యస్నానాలకు నీల్లేవి...**

జంపన్నవాగులొ భక్తులు పుణ్యస్నానాలు చేసెందుకు నీల్లేలేవని ప్రశ్నించారు. వాగులొ నీల్లు ఎండతీవ్రత వలన ఇంకిపోతున్నాయి కనీసం మొటర్లద్వారా అయినా నల్లాలకు కనెక్షన్ ఇస్తె స్నానాలకు ఇబ్బందులు ఏర్పడేవికావని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంచెం కొంచెం నీల్లను తలపై చల్లుకునె పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. అధికారులు వాగువైపున కానరాలెదని వాపొయరు,ఐ బి అధికారులు భక్తులమొరను ఆలకించిన దాఖలాలు లేవంటున్నారు.

**ఆర్ డబ్లూ ఎస్ నిర్లక్షమె తాగునీటి కొరత....**

భక్తులకు అక్కడక్కడ తాగునీటి నల్లాలను ఏర్పాటులొ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల నిర్లక్షమె కారణమంటున్నారు.గద్దెల నుంచి వాగుమద్యలొ ప్రదానరోడ్ కు 2,3ప్రదేశాలలొ నల్లాలు,ట్యాబ్స్,చిలకలగుట్ట,వైపున, శివరాంసాగర్,ఆర్టీసివైజంక్షన్ ప్రదేశాల్లొ ఏర్పటు చేస్తె తాగునీటి కొరతతీరేదికాని అధికారులె జాతర వైపున రాలేదని ఆరోపనలు వస్తున్నవి,జిల్లాకలెక్టర్ అయినా చొరవతీసుకోవాలని కోరుతున్నారు.గతంలొ బుధ,గురు,శుక్ర,వారాలలో భక్తులు దర్సనాలకు వచ్చెది ఆదివారం అయితె లక్షదాటెవిధంగ భక్తులు దైవదర్సనాలకు వస్తున్నరు, భక్తులకానుకలు హుండిలలొ భారీగానె పడుతున్నవి డబ్బులు, బంగారు నాణెములు, వస్తువుల రుపంలొ వెస్తున్నరు దేశ,విదేశాల భక్తులు కరెన్సినొట్లను మొక్కుబడులుగ వేస్తున్నరు.

**హుండీల్లొ పడె బంగారం లేక్క ఏది....**

భక్తులు వేసినకానుకలు లేక్కించుతున్నారు కాని బంగారం ఆభరణాలు లేక్కలోకి రావడంలేదనె ఆరొపనలు స్తున్నాయి. మూడునెలలు కొనసాగిన హుండీలలొ పడిన కానుకలను లెక్కించి తాడ్వాయి లోని కెనరా బ్యాంకు అధికారులకు అప్పజెప్పడం ఆనవాయితీగా మారింది. కాని బంగారం ఎంతైంది, ఎక్కడుంది అనేది దేవాయ అధికారులు చెప్పడం లెదని పూజారులు, భక్తులు, ఆరోపిస్తున్నారు.గుట్టుచప్పుడు కాకుండా ఉంచడం ఏమిటి? ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఉన్నట్లా,,? ఊడగొట్టినట్లా అనేది వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

# భూపతిపురం అడవుల్లొ వనభోజనాల పండుగ,,,!!

- వేసవిముగింపు వర్షా కాలం ప్రారంభంలొ ఈపండుగ
- వనభోజనాలకెలితెనె అడవితల్లి సల్లంగ సూస్తది
- ఆడవిబిడ్డలకు అపారమైన నమ్మకం
- ఊరు ఊరంతా సమీప అడవుల్లో వంటలకు
- వాగులొ చెట్టుకింద అడవితల్లికి మొక్కుకుని
- వాగులొ పుణ్యస్నానాలు చేసి పసుపు, కుంకుమలు పెట్టి
- ప్రతొక్కరు కోళ్లను దేవతకు మొక్కులు సమర్పంచె



**ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త జూన్ 07**

తొలకరి వర్షాలు రాకముందె ఏజెన్సీప్రజలు అడవుల్లోకి వనబోజనాలకు వెల్తున్నారు.ఈ క్రమంలొ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం భూపతిపూరం, రంగాపురం గ్రామాలలొ ఊరంతా వనభోజనాలకు వెల్లారు తొలకరి వర్షాకాలం ప్రారంభంలొ జూన్ మొదటివారంలొ ఊరును విడిచి ఊరంతా మూట,ముల్లె సర్దుకుని ఒకరెనుక మరొకరు ఊరులొ ఇల్లనుంచి బయటకు వెల్లెను,ఎవరుచూడక ముందే ఈ వ్యవహారమంతా జరిగి అడవిలోకి ప్రవేశించెను.

**చెట్టుకొకరు,పుట్టకొకరు......**

ఊరికి సమీపంలోని అడవిలొ చెట్టుకొకరు పుట్టకొకరు విడిది చేసెను.దీనికి ముందుగా వాగొడ్డున ఈ విడిది జరిగింది,వాగొడ్డున మట్టితొ గద్దెను వేసి ఒ మొక్కను నాటెను ఆ గద్దె చుట్టు పరుపు,కుంకుమ పెట్టి దీప,దూపం వేసెను ఆడబిడ్డలు గద్దెను సర్వాంగ సుందరంగా అలంకరించెను మొక్కుబడులు, కొబ్బరి కాయలు కొట్టెను మగవాల్లంతా కోళ్లను మొక్కుబడులు సమర్పంచెను.మమ్మల్నిసల్లంగ సూడమని వర్షాలు సవృద్ధిగ పడాలని అడవి తల్లికి మొక్కు లిచ్చెను.

**అడవిలొ వంటా వార్పు వనబోజనాలు.....**

ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలానికి వనభోజనాలకు మంచిపేరుంది పూర్వకాలపు ఆచార వ్యవహరాలు బాగాచేస్తారు ఇందులొ వనబొజనాల పండగ ఒకటిగ ఉంటుంది. జూన్ నెల ప్రారంభంలొ ఆదివారం భూపతిపురం గ్రామస్తులు సమీపంలొని అడవిలోకి గ్రామపెద్దలు సర్పంచు బడెర జితరాంబాబు పెద్దమనుషులు బుల్లెట్ తల్లడి లక్ష్మయ్య,తాటి మల్లయ్య, ఎట్టి మల్లయ్య,రాజు, ఎట్టి వెంకటెశ్వర్లు, యూత్ పిల్లలు, తల్లడి లక్ష్మయ్య, సాయి అదేవిధంగా రంగాపురంలొ సైతం గ్రామస్తులంతా వెల్లారు.

# ఉచిత రీఛార్జ్ మెసేజ్‌లకు మోసపోవద్దు!

- ఫ్రీ డేటా, ఉచిత రీఛార్జ్ పేరుతో వచ్చే సందేశాలను నమ్మవద్దు – పసర ఎస్సై తాజుద్దీన్



**గోవిందరావుపేట, జూన్6(డిడి 9 వార్త)**

సోషల్ మీడియా వేదికల ద్వారా "కేంద్ర ప్రభుత్వం ఉచితంగా మొబైల్ డేటా అందిస్తోంది", "ఫ్రీ రీఛార్జ్ పొందండి" అంటూ వస్తున్న సందేశాలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని పసర ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. ఇలాంటి సందేశాలు పూర్తిగా తప్పుడు ప్రచారమని, ప్రజలను మోసం చేసే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లు వాటిని వ్యాప్తి చేస్తున్నారని తెలిపారు. ఉచిత రీఛార్జ్ లేదా ఉచిత డేటా పేరుతో వచ్చే లింక్‌లపై క్లిక్ చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల బ్యాంకు ఖాతాలు,వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. అలాగే ఇటువంటి సందేశాలను ఎవరికి ఫార్వర్డ్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లు వచ్చినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సైబర్ మోసాల బారిన ప్రజలు పడకుండా ఉండేందుకు పసర ఎస్సై తాజుద్దీన్ సోషల్ మీడియా, పత్రికల ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. సైబర్ నేరగాళ్ల కొత్త కొత్త మోసాల పద్ధతులపై హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు కృషి చేస్తున్నారు. సైబర్ భద్రత విషయంలో అప్రమత్తతే రక్షణ అని ఎస్సై తాజుద్దీన్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కనబడే వార్తలపై అప్రమత్తంగా ఉండాలి. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి వార్తను నమ్మకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి . ఏదైనా వార్త లేదా సమాచారం కనిపించినప్పుడు అది నిజమా? అబద్ధమా? అనే విషయాన్ని ముందుగా నిర్ధారించుకోవాలి నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం వల్ల తప్పుడు ప్రచారం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి సైబర్ మోసాలు, తప్పుడు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని ఎస్ఐ తాజుద్దీన్ కోరారు.

# సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

**గోవిందరావుపేట, (డిడి 9 వార్త)**

మండల కేంద్రంలో బంజారుల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం కోసం నూతన దేవాలయ నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవాలాల్ ఆలయ నిర్మాణ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షుడు బానోత్ రవిచందర్ సూచన మేరకు నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. నూతన కమిటీలో మండల అధ్యక్షుడిగా రసపుత్ సీతారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న, కోశాధికారిగా భూక్య బాబురావు, ప్రచార కార్యదర్శిగా అజ్మీర అశోక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా భూక్య సారయ్య, అజ్మీర సురేష్, భూక్య రాజులులను ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా కోర్ర రఘురాం, లాకావత్ నరసింహ, లావుడియా జోగాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సీతారాం నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ బాధ్యతలను తనపై ఉంచిన బంజారా కుల పెద్దలకు, మా జాతి బిడ్డలకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అందరి సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు.